## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయండి

**కర్నూలు మున్సిపల్, మే 19,ప్రభాతవార్త:** నగరంలో నగరపాలక అభివృద్ధి పనులను టెండర్ ద్వారా దక్కించుకున్న గుత్తేదారులు పనులను జాప్యం చేయకుండా సకాలంలో పూర్తిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మంత్రి, కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మం త్రి భరత్ మాట్లాడుతూ టెండర్ వేసి పనులు దక్కించుకొని పనులు ప్రారంభించకపోవడం ఎంతమాత్రం సబబు కాదని జాప్యం చేయడం వల్ల ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు చెడ్డపేరు వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపు ప్రక్రియ సులభతరం చేస్తుందని సిఎఫ్ఎంఎస్ ప్రక్రియలో మున్సిపల్ బిల్లుల విషయమై నూతన విధానాన్ని తీసుకువస్తుందని వెల్లడించారు. గుత్తేదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఈనెలాఖరులోగా నగరంలో అన్నిపనులు ప్రారంభించాలని సూచించారు. పనులు సకాలంలో పూర్తికాకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పనులు రద్దుచేస్తామని



స్పష్టం చేశారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలన్నారు. సమావేశంలో ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈలు, ఏఈలు తదిరులు పాల్గొన్నారు.

## భక్తుల రద్దితో కిక్కిరిసిన శ్రీశైలక్షేత్రం

**శ్రీశైలంప్రాజెక్టు,మే19,ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిరి ్లంగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం సోమవారంనాడు భక్తుల రద్దితో కిక్కిరిసిపోయింది.క్యూలైన్లన్ని సందండితో రద్దిని తలపించాయి.భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది.భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు.ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు భక్తులు బారుతు తీరారు.ఈక్రమంలోనే దర్శనం కోరకు గంటల తరబడి సమయం చోటు చేసుకుంది.ఈ నేపథ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది.ఎక్కడ చూసి భకు ్తలు కిక్కిరిసిపోయారు.మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట ్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకున్నారు.



## మ్యారేజ్ రిజిస్ట్రేషన్‌ల.. దందా..!

- రేషన్ కార్డులలో మార్పులకై మ్యారేజ్ సర్టిఫికెట్
- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దోపిడి



**రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేయించాలంటే మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం... అయితే ఎప్పుడో జరిగిన మ్యారేజ్ కి ఇప్పుడు సర్టిఫికెట్ కావాలంటే... కొంత కష్టమే... సరైన డాక్యుమెంట్లు ఉండవు... దీంతో మ్యారేజ్ సర్టిఫికెట్లు తీసుకోవడం కష్టంగా మారింది. ఈ పరిస్థితిని అదనుగా తీసుకొని కొందరు దోపిడీ చేస్తున్నారు.. ప్రభుత్వ చలాన కాక అదనంగా వేల రూపాయలు ఇవ్వాల్సిందే అంటున్నారు. లేదంటే డాక్యుమెంట్లు సరిపోవు అంటున్నారు. ఇదంతా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారుల మహత్యమా.. లేక మధ్యవర్తుల చేతివాటమా తెలియాల్సి ఉంది...**



**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల వివరాలు మార్చడం లేదా చేర్చడం తదితర పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇందులో ప్రధానంగా వివాహంతో కుటుంబంలో చేరిన వారి వివరాలను.. రేషన్ కార్డులో పొందుపరచాలి అంటే.. వారి వివాహ సర్టిఫికెట్ అవసరం అంటున్నారు. ఒక దశలో పౌరసర ఫరాల శాఖ మంత్రి స్వయంగా మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదని మీడియా ముఖంగా చెప్పినప్పటికీ... కొన్ని సచివాలయాల్లో మ్యారేజ్ సర్టిఫికెట్ అడుగుతున్నారు. దీంతో చాలామంది రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్తున్నారు. అయితే ఎప్పుడో జరిగిన మ్యారేజ్ కి ఇప్పుడు సర్టిఫికెట్ ఎలా ఇస్తారంటూ మొదట భయపెడతారు. తర్వాత చాలా డాక్యుమెంట్లు కావాలంటారు. అది ఇచ్చాక ఇవి సరిపోవు అంటారు. మరి ఎలా అంటే ప్రభుత్వ చలానా కాకుండా అదనంగా రూ.1000 నుంచి రూ. 5000 వరకు ఇవ్వాలని చెబుతున్నారు. మీ సేవ ద్వారా స్లాట్ తీసుకున్నప్పటికీ అక్కడి మధ్యవర్తులను సంప్రదించాల్సి వస్తుంది. వారు సబ్ రిజిస్ట్రార్ లను కలిసి మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కోసం పెట్టిన సర్టిఫికెట్లలో అది చెల్లదు... ఇది అటస్టేషన్ కావాలి.. అంటూ రకరకాల కారణాలతో రిజిస్ట్రేషన్ చేయడం లేదు. అన్ని సరిగా ఉన్నాయి కదా... ప్రభుత్వ చలానా కూడా కట్టాం కదా... అంటే ప్రభుత్వ చలానా కట్టారు. అధికారుల చలానా కట్టాలి కదా అంటున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో బాధితులు మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కు వేల రూపాయలు సమర్పించుకుంటున్నారు. ఈ పరిస్థితి చాలా ప్రాంతాల్లో ఉంది. తాజాగా శనివారం రోజు కర్నూలు జిల్లా కేంద్రంలోని కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం వెళ్లగా జరిగిన తతంగం ఇలా ఉంది. కర్నూలు నగరం లో నివాసం ఉంటున్న ఒక వ్యక్తి తన కుమార్తె మ్యారేజ్ ని రిజిస్ట్రేషన్ చేయించేందుకు మీసేవ ద్వారా వెళ్ళాడు. అయితే అతని దగ్గర కొన్ని డాక్యుమెంట్ లలో తప్పులు ఉన్నాయని సూచించారు. వాటన్నిటిని సరి చేసుకున్నారు. ఉదయం 11 గంటలకు కార్యాలయానికి వెళ్ళగా సాయంత్రం నాలుగు గంటలకు పని పూర్తయింది. అయితే సబ్ రిజిస్ట్రార్ సీట్లో ఉన్నప్పటికీ.. ఆయన కాదు మరో సీనియర్ అసిస్టెంట్ లాగిన్ లో మాత్రమే మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు అవుతాయి అని చెప్పారు. మరి ఆ సార్ ఎక్కడ అంటే బయటికి వెళ్లారన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు వెయిట్ చేయించారు. సదరు చిన్న సారు వచ్చాక డాక్యుమెంట్లు పరిశీలించి రిజిస్ట్రేషన్ చేశారు. అప్పటికే మీసేవ ఫీజుతోపాటు రిజిస్ట్రేషన్ చలానా కూడా కట్టారు. కానీ అదనంగా 2000 రూపాయలు ఇవ్వాలని మధ్యవర్తితో అడిగించారు. అదనంగా లంచం ఇవ్వనని చెప్పినప్పటికీ ఎవరైనా ఇవ్వాల్సిందే అంటూ మరో మారు అడిగించారు. ఇవ్వకపోతే సదరు సార్ కు వెళ్లి ఇవ్వనని చెప్పాలి.. లేదంటే మేము తీసుకున్నామంటారంటూ...

• వివరాలు 2లో

## ముగ్గురి ప్రాణాలను తీసిన.. కుక్క..!

: కుక్కను తప్పించబోయి ప్రమాదం
: పల్టీ కొట్టిన కారు..
: ముగ్గురు వ్యక్తులు మృతి



**ప్యాపిలి మే19ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై దూసుకు పోతున్న కారు.. సడన్ గా అడ్డు వచ్చిన కుక్క.. తప్పించ బోయిన డ్రైవర్..అదుపు తప్పిన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం. ప్యాపిలి మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కుక్క అడ్డం రావడంతో తప్పించ పోయి అదుపు తప్పి కారు పక్కనున్న చెట్లలోకి దూసుకెళ్లిన కారు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్లి తిరిగి కర్ణాటక రాష్ట్రం తుంకూరుకు కేఏ 02 ఎంకె 4525 నెంబర్ గల కారులో ఆరుగురు వెళ్ళుతుండగా ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు.తీవ్రంగా గాయపడిన సంతోష్(36), నవీన్(43),లోకేష్ )(35) లను డోన్ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం కర్నూలు ప్రభుత్వా సుపత్రికి తరలించినట్లు వివరించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక ముగ్గురు మృతి చెందారని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు...

## వైసిపి పార్టీ.. అంతం ప్రారంభం..!

: నాకు నియోజక వర్గమంటే పిచ్చి..
: నాటి అరాచక పాలనలో అందోళన చెందాం
: నన్ను కూడా జైలుకు పంపారు
: భావోద్వేగానికి గురైన బిసి..
: భయం నా ఒంట్లో గాని ఇంట్లో గాని లేదు
: కార్యకర్తల కోసం నాప్రాణాలైనా పణంగా పెడతా



**కోవెలకుంట్ల, మే 19,ప్రభాతవార్త :** అక్రమంగా పుట్టిన వైసిపి పార్టీ.. అంతం ప్రారంభం అందుకు నిదర్శనం 151నుండి 11కు ప్రజలు దించారని రాష్ట్ర రోడ్డు భవనాలు ,పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసిజనార్దనరెడ్డి అన్నారు.సొమవారము కోవెలకుంట్ల పట్టణంలోని కృష్ణతేజ ఫంక్షన్ హాలు నందు మినీ మహానాడు కార్యక్రమము నిర్వహించారు. ఇందులో ఐదు మండలాలకు చెందిన నాయకులు బివిప్రసాదరెడ్డి యస్ఎ గఫూర్, కరిమద్దెల మురళీ, గడ్డం నాగేశ్వరరెడ్డి, చల్లా విజయబాస్కరరెడ్డి, పొట్టిపాడు సుబ్బారెడ్డి, పెనుగొండ రాజశేఖరు, ఉగ్రనరసింహారెడ్డి, రామేశ్వరరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డి, మారంరెడ్డి బాస్కరరెడ్డి, బుచ్చన్న, జిడ్డు వెంకటరమణారెడ్డి,గాద్దంశెట్టి రమణయ్య, వెంకటసుబ్బారెడ్డి ,అమడాల మద్దిలేటి,బిసి.రామనాదరెడ్డి కాటిరెడ్డి.మల్లికారు ్జనరెడ్డి పెండేకంటి కిరణ్‌కుమారరెడ్డి, బనగానపల్లె శ్రీనయ్య, కాశిపురం రామిరెడ్డి, బెలుం.సురేష్‌రెడ్డి, పెద్దకొపెర్ల శంఖరరెడ్డి, అరికట్ల సుంకిరెడ్డి, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. వీరందరిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టి పేద వాడి స్వేదబిందువు నుండి పట్టిందని. అన్న యన్‌టిఆర్ వల్లనే యస్సి యస్‌టి, బిసి,మైనార్టిలు నేడు అన్నిరంగాల్లో కూడా రానిస్తు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. తనకు ఎలాంటి అశలు లేవు కేవలము ప్రజా సేవ చేయాలనే తపనతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నామని చెప్పారు.అందులో నాటి అరాచక పాలనలో ప్రాణాలు పనంగా పెట్టి పోరాటము చేశామన్నారు. అక్రమంగా వచ్చిన పార్టి వైసిపిని అదే స్థాయిలో ప్రజలు పతనము చేశారన్నారు. ఎక్కడ చూసిన 5సంవత్సరాల పాటు భయం,భయంతో ప్రజలు జీవించారని చెప్పారు.వారి కత్తికి ఎదురు లేదనే స్థాయిలో అరాచక పాలన సాగించారని చెప్పారు. వారిని నమ్మిన ఎంతో మంది ఐఎయస్, ఐపియస్ అదికారులు జైలు పాలు అయ్యారని చెప్పారు. అలాగే నోటికి ఎది వస్తే అది మాట్లాడిన నాయకులు ఏమి అవుతున్నారో ప్రజలే చూస్తున్నారని చెప్పారు. వారి మాదిరిగా తాము అరాచక పాలన చేయ్యమని ఎవరు చేయ్యాల్సిన పనులు వారు చేస్తు పోతుంటారని చెప్పారు. అందులో ప్రతిపక్ష హోదా లేక పోయిన వారికి పూర్తిగా బందోబస్తు కల్పిస్తున్నామని చెప్పారు. నాడు అంతా అవినీతి మయంలో పాలన సాగిందని ఏకంగా ఒక్క లిక్కర్‌లో రూ 3600కోట్లు దోచుకున్నారని చెప్పారు. వారు చేసిందంతా దోచుకున్నవాడికి దోచుకునంతా అనే రీతిలో 5 సంవత్సరాల పాటు రాష్ట్రంలో అరాచక పాలన పేరుతో సర్వ నాశము చేశారని చెప్పారు. వారు చెసిన అక్రమాలు అన్ని ఒక్కొక్కటి బయట పడుతున్నాయని చెప్పారు మద్యనిషేదము అని చెప్పారు. చివరకు కల్తీ మద్యం తాగించి 25 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్నారని చెప్పారు. నాటి అక్రమ పార్టి చేసిందంతా ఏమి లేదని దోచుకోవడమే అందుకే రాష్ట్రంకు..

• వివరాలు 2లో

## నిర్ణీత గడువులోగా సమస్యలకు పరిష్కారం చూపండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి** ప్రజాసమస్యల పరిష్కారవేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు నిర్ణీ త గడువులోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో ప్రజలు అందించిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి నిబంధనలు అడ్డువస్తే ఎలాపరిష్కరించాలో ఆలోచించాలన్నారు. అర్జీదారుల వినతులు పరిష్కరించని 49 దరఖాస్తులు రీఓపెన్ కావడంతో వాటిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న 62అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయసేకరణకు సంబంధించి 43.15శాతం సేకరించారన్నారు. పెండింగ్‌లో ఉన్న డేటాను త్వరగా సేకరించాలని కలెక్టరు డిఎల్‌డిఓలను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మనమిత్ర క్యాంపెయిన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 2367ల సంబంధిత సర్వీసును వెంటనే పూర్తిచేయాలన్నారు. మిస్సింగ్ సిటిజన్స్, సిటిజన్ ఈకెవైసిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆధారులేని పిల్లలు, పెండింగ్‌లో ఉన్న 626 హౌసింగ్ జియో కో ఆర్డినేట్‌ను వెంటనే పూర్తి చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలకు సంబంధించి దొర్నిపాడుమండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన రమాదేవి వితంతుపెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మండలకేంద్రమైన బేతంచెర్లకు చెందిన పద్మావతమ్మ తన పొలాన్ని బైపాస్‌రోడ్డుకు తీసుకుని పొలానికి పరిహారం ఇచ్చి బావికి ఇవ్వలేదని, న్యాయం చేయాలని విన్నవించారు. మండలకేంద్రమైన కోవెలకుంట్ల్లకు చెందిన అబ్దుల్‌రెహమాన్ నిషేధిత జాబితాలో ఆన్‌లైన్‌లో ఉన్న భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కలెక్టరుకు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో




213మంది అర్జీదారులు సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించగా వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టరు ఆదేశాలు జారీచేశారు.ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాలొన్నారు.

## కార్యకర్తలకోసం.. దేనికైనా 'సై'..!

- ఎందాకైనా ఎదురొడ్డి నిల్చే 'దమ్ము' మాకుంది
- కష్టపడ్డవారికి గుర్తింపునిచ్చేందుకే మేమున్నాం
- అనవసరంగా లేని అభాండాలు వేస్తే 'ఖబడ్దార్'
- వైకాపా 'దద్దమ్మ'లపార్టీ.. అటువైపు చూడకండి
- మిస్డ్‌కాల్‌చాలు.. స్పందించకుంటే నిలదీయండి

\- మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ





**ఆమె ప్రసంగం పార్టీలోని ఎన్నో గుసగుసలకు చెక్‌పెట్టింది... సొంతపార్టీలో విన్పిస్తున్న విమర్శలపై తన వాగ్బాణాన్ని ఎక్కుపెట్టింది... అనవసరంగా అభాంఢాలువేస్తే 'ఖబడ్దార్' అంటూ హెచ్చరించింది.. కార్యకర్తలకోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదురొడ్డి నిల్చే 'ధమ్ము'న్న నాయకత్వం మాదంటూ మాటల తూటాలను పేల్చింది... క్యాడర్‌కు అండగా నిల్చేందుకు 'సై' అంటూ పిలుపు నిచ్చింది.. ఇప్పటికీ వైకాపా నేతలకు అండగా నిలిస్తే అటువంటి అధికారుల చిట్టా విప్పుతామంటూ మాటల కొరడాను జులిపించింది.. సొంతపార్టీ క్యాడర్‌కు ఓ వైపు బరోసాను ఇస్తూ ప్రతిపక్షపార్టీ అయిన వైకాపాను సైతం దద్దమ్మలపార్టీఅంటూ తూలనాడింది... కష్టపడ్డవారి జాతకాలన్నీ తమవద్ద ఉన్నాయంటూ వారికి తప్పక న్యాయం చేస్తామంటూ లోగుట్టును విప్పిచెప్పింది.. అన్నింటికీ 'మహానాడు'ను వేదికగా ఎంచుకుంది మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ.**

**డోన్, మే 19, ప్రభాతవార్త** అసలే ఫైర్‌బ్రాండ్‌గా పేరున్న కోట్ల సుజాతమ్మ సోమవారం సాయిఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమంలో కార్యకర్తల్లో నెలకొన్న ఎన్నో ప్రశ్నలకు సమాదానాన్ని వేదికగా చేసుకుని చెప్పకనే చెప్పేసింది. తాను ఒక్క మిస్డ్ కాల్ ఇస్తే చాలు స్పందించేందుకు సిద్దంగా ఉంటానంటూ మరో వైపు తాను చేసే ప్రతి పనిని ఎంఎల్ఏ కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ద్వారానే చేయిస్తానంటూ కార్యకర్తలకు మరో అనుమానానికి తావులేకుండా గట్టి బరోసాను ఇచ్చేసారు. ఎవ్వరూ ఎటువంటి అపోహలు పడ్డంకాని, అభాండాలు వేయడం కానీ వుండరాదని అందరికీ న్యాయం చేసేందుకు 'కోట్ల' కుటుంబం వుందని చెప్పారు. తాము ఆస్థులు, అంతస్థులు, డబ్బులకోసం పాకులాడివుంటే ఎప్పుడో, ఏక్కడికో 2004లోనే ఆ స్థాయికి వెళ్లేవారమని మాకావాల్సింది జనం గుండెల్లో స్థానం పొందడం మాత్రమేనని ఆమె గుర్తుచేసారు. ముందుగా మహానాడు వేదికముందు ఏర్పాటుచేసిన పార్టీ జెండాను సుజాతమ్మ ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి అంజలి ఘటించారు. అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు కోట్రికె ఫణిరాజ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**వైకాపా పెత్తనం సాగుతోందంటూ నాయకులు వేడుకోలు:** మహానాడులో పార్టీ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ప్యాపిలి తొప్పెల శ్రీనివాసులు, పార్టీ రాష్ట్రకార్యదర్శి వలసల రామక్రిష్ణ, ఆర్‌యి నాగరాజు, మండల ప్రెసిడెంట్ శ్రీనివాసులు, బేతంచెర్ల ప్రసన్నలక్ష్మి, మాజీ పట్టణ అద్యక్షులు కోట్రికె ఫణిరాజ్, చాటకొండ ఓంప్రకాష్, భూమా నాగన్న, బేతంచెర్ల చం ద్రశేఖర్, తిరుమలేష్ చౌదరి, ప్యాపిలి ఖాజా, డిష్ రఫి, మాజీ ఎంపిపి శేషఫణిగౌడ్, జ్యోతి స్టూడియో శ్రీను తదితరులు ప్రసంగించారు. తొప్పెల, వలసల మాట్లాడుతూ తమకు కోట్ల-కెయిలు రెండు కళ్లలాంటివారని మేమెప్పుడు వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అంటూ ఇప్పటికీ ఎన్నో గ్రామాల్లో ఇంకా వైకాపావారి పెత్తనం డీలర్లు తదితర వాటిల్లో కొనసాగుతోందని ఇందుకు చాలా శాఖల్లోని అధికారులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టిని సారించి కోట్ల నాయకత్వం కార్యకర్తలకు న్యాయం చేయాలని అర్థించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న హయాంలో సుజాతమ్మ స్థానిక ఎంఎల్‌ఏగా డోన్‌లో చేసిన అభివృద్ధిని, ఏర్పడిన పేదల కాలనీలకు పలువురు నేతలు గుర్తుచేస్తూ అభివృద్ధిని ప్రసంశించారు. ఎన్నోకల్లో ఎంతో కష్టపడ్డారని గత 5ఏళ్ళలో అనేక ఇబ్బందులుకూడా పడ్డారని వారు గుర్తుచేసారు.

**వైకాపా ఆర్భాట ప్రచారమేతప్ప చేసిందిలేదు:** కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ...

• వివరాలు 2లో

## అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

: లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి
జిలా కలెకర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ కొన్ని శాఖల అధికారులు వారం, 10 రోజులైనా చూడడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. సిడిపిఓ కర్నూలు అర్బన్, ఆదోని మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ కర్నూలు అర్బన్, డిప్యూటీ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ శాఖల కు సంబంధించి వారం నుంచి పది రోజులైనా అర్జీలను చూడలేదని, అర్జీలను చూడకుంటే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు..ప్రజల అర్జీలకు సంబంధించి నిర్లక్ష్యం చేయకూడదని, లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను సక్రమంగా పరిష్కారం చేశారా లేదా అని ఆడిట్ చేయాల్సి ఉందన్నారు.. ఈ అంశం పై ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు ఆడిట్ చేయడం లో పెండింగ్ ఉన్నాయని, వెంటనే ఆడిట్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అలాగే పోలీస్ శాఖ , డిఆర్ఓ , ఏడి సర్వేయర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ల వద్ద కూడా ఆడిట్ పెండింగ్ లో ఉందని, వ్యక్తిగతన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ సర్వే గ్రామ సభలకు సంబంధించి రీ ఓపెన్ అయిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సర్వే శాఖ అధికారిని ఆదేశించారు. అలాగే రెవెన్యూ సదస్సులకు సంబంధించిన అర్జీలను కూడా ద్వైతగతిన పరిష్కరించాలని కలెక్టర్ రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు..సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 20, కర్నూలు ఆర్డీఓ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ, మెప్మా, సైనిక సంక్షేమ శాఖ వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని, ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత శిల్పారవికి లేదు

**– నంద్యాల మినీ మహానాడులో టిడిపి నేతలు భూమాబ్రహ్మానందరెడ్డి, ఎన్ఎండి.ఫిరోజ్, ఏరాసుప్రతాపరెడ్డి**

**నంద్యాల, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:**

తెలుగుదేశం పార్టీని, రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును విమర్శించే అర్హత శిల్పారవికి లేదని నంద్యాల మాజీ ఎంఎల్ఏ భూమాబ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం నంద్యాలలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడు వేడుకలకు బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా టిడిపి నేతలు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం భూమాబ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గత వైకాపా హయాంలో రాష్ట్రంలో అభివృద్ది శూన్యమన్నారు. నంద్యాలలో ఏమిచేశారో చెప్పుకోలేని స్థితిలో వైకాపా నాయకులు ఉన్నారని విమర్శించారు.



మీడియా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ శిల్పారవి తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి జరుగకపోగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనడం హాస్యాస్పదమన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నంద్యాలలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పలేని స్థితిలో ఆ పార్టీ నాయకులు ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఒకరు చెబితే అభివృద్ధి చేసే స్థితిలో లేదన్నారు. రెండుకళ్లు పెద్దవిగా చేసుకుని చూస్తే అభివృద్ధిని చూడవచ్చునని సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు వారానికి ఒకసారి, అధికారం లేనప్పుడు నెలకు ఒకసారి వచ్చే వారికి అభివృద్ధి కనబడదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే వారికి నిలయమని అన్నారు. యువగళం పాదయాత్రలో ప్రస్తుత ఐటిమంత్రి నారాలోకేష్ తెలుసుకున్న సమస్యలన్నింటిని దశలవారీగా పరిష్కరిస్తూ వస్తున్నారన్నారు. టిడిపి వారికి పార్టీశ్రేయస్సు ముఖ్యమని పదవులు ఆశించరన్నారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కడపలో ఈనెల 27, 28, 29మూడు రోజులు మహానాడుకు వేలాదిగా కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర తాతిరెడ్డి తులసిరెడ్డి, కేంద్రఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరివిశ్వనాథరెడ్డి, ఎపి సీడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎవి.సుబ్బారెడ్డి, సాగునీటి వినియోగదారుల సంఘం చైర్మన్ ఇలియాస్, డా.బాబన్, తదితరులు పాల్గొన్నారు.

## మ్యారేజ్ రిజిస్ట్రేషన్‌ల.. దందా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చెప్పారు. చివరకు రూ.1500 అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ అయిపోయింది అన్న విషయం తెలుసుకొని అక్కడ నుంచి బయటకు వచ్చి మీడియాతో పాటు ఇతరులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై సదరు సీనియర్ అసిస్టెంట్ మాట్లాడుతూ తాను డబ్బు అడిగిన మాట వాస్తవమే అన్నారు. అయితే సదరు వ్యక్తి చలానా కట్టకపోవడంతో చలానా నిమిత్తము మాత్రమే డబ్బు అడిగానని వివరించారు. కాగా ప్రభుత్వ చలానా రూ 500 లోపు ఉండగా సదరు వ్యక్తిని రూ.2000 ఇవ్వాలని అడగడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో మ్యారేజ్ రిజిస్ట్రేషన్ల పరిస్థితిపై ఉన్నతాధికారులు కల్పించుకొని సరైన చర్యలు తీసుకోకపోతే... రేషన్ కార్డుల వ్యవహారం అడ్డుపెట్టుకొని భారీ దోపిడీ జరిగే ప్రమాదం ఉందని ప్రజలు అంటున్నారు.

## కార్యకర్తలకోసం.. దేనికైనా 'సై'..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వైకాపాది ఆర్భాటపు ప్రచారం చేసుకున్నారని ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు మనకు డోన్‌లో ఎన్నో కన్పిస్తాయని అన్నారు. టిడిపిలో ఏమీ న్యాయం జరగదంటూ కొంతమంది వైకాపా నేతలు తప్పుడు ప్రచారానికి శ్రీకారం చుట్టారని దీన్ని ఎవ్వరూ నమ్మాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. అది పూర్తిగా దద్దమ్మలపార్టీయని అటువైపు ఎవ్వరూకూడా చూడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతి చిన్నపనికి తాము అండగా వుంటామని చెప్పారు. మహానాడు వేదికపై టిడిపి బాధ్యులు, సీనియర్ నాయకులు టిఇ కేశవయ్యగౌడ్, టిఇ కేశన్నగౌడ్, కోట్రికె హరికిషన్, చంద్రపల్లి లక్ష్మీనారాయణ, సీమ సుదాకర్‌రెడ్డి, ఎల్లనాగయ్య, రేగటి అర్జున్‌రెడ్డి, అబ్బిరెడ్డిపల్లి గోవిందు, ప్యాపిలి అంకిరెడ్డిలు ఆశీనులవ్వగా కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్యాపిలి ప్రభాకర్‌రెడ్డి, ఎరుకలిచెర్వు శివ, ఓబులాపురం శేషిరెడ్డి, ఓంప్రకాష్, చనుగొండ్ల శ్రీరాములు, వెంకోబరావు, కెయి శ్యాం, పార్టీ మండల ప్రధానకార్యదర్శి కొత్తపల్లి రంజిత్‌కిరణ్, కొత్తకోట శ్రీనివాసులు, గుమ్మకొండ శంకర్, అలెబాద్ పరమేషు, చంద్రపల్లి చిన్న నాగేశ్వరరావు, మెట్టుపల్లి సుదర్శన్, మల్లెంపల్లి జయన్న, టిఆర్ నగర్ ఖాజా, చాకలి వెంకటేశ్వర్లు, పీరా, గుండాల జయరాముడు, అజీష్, రవీంద్ర, బొంచెర్వుపల్లి సూరి, పాతపేట సుదీష్, ఘనమద్దయ్య, జిలేబి ధను, దర్మారం సంజీవ, ఈశ్వర్, దశరథరామిరెడ్డి, కొచ్చెర్వు అశోక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడపలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయండి

**–జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్**

**నంద్యాల, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి**




ఈనెల 27, 28, 29 తేదీల్లో కడప నగరంలో నిర్వహించే తెలుగుదేశం పార్టీ మహానాడును విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఆయన సోమవవారం మాట్లాడుతూ నంద్యాల టిడిపి కార్యకర్తలకు రుణపడి ఉన్నామని, 24గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి శిల్పారవి సండే ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు. కార్యకర్తల సమిష్టి కృషితో నంద్యాలలో భారీమెజార్టీతో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశామన్నారు. రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్ 43 సంవత్సరాలు పార్టీకి అంకితమై సేవలందిస్తున్నారన్నారు. ఎప్పుడో నంద్యాలకు వచ్చి వివాహాలకు హాజరై తెలుగుదేశం పార్టీ వారిపై బురదచల్లే సంస్కృతికి శిల్పారవి స్వస్తిచెప్పాలని హితవు పలికారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ పథకాలను ప్రారంభించి రాజకీయాలు, కులమతాల అతీతంగా అంజేస్తామన్నారు. మంత్రి ఫరూక్ నాయకత్వంలో గతంలో కుంటుపడిన అభివృద్ధిని వేగవంతం చేసి అన్నివిధాలుగా అభివృద్ధిచేసి తీరతామని విశ్వాసం వ్యక్తం చేశారు. నంద్యాల నాయకులు, కార్యకర్తల ఆమోదం మేరకు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంచేయాలని జిల్లా కమిటీకి అందజేసినట్లు ఎన్ఎండి.ఫిరోజ్ తెలిపారు. అనంతరం ఎన్ఎండి.ఫిరోజ్ చేతులమీదుగా తెలుగుదేశం పార్టీ నాయకులను సన్మానించారు.

## మున్సిపల్ ఛైర్ పర్సన్ గా లోకేశ్వరి ఎన్నిక

**: ప్రెసిడింగ్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్**

**ఆదోని మే 19 ప్రభాతవార్త :** ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక నేపథ్యంలో, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 42వ వార్డు కౌన్సిలర్ సి. హెచ్. లోకేశ్వరి నీ చైర్ పర్సన్ పదవికి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. 36 వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డి ప్రతిపాదించగా మరియు 40 వార్డు కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ బలపరచువారిగా వ్యవహరించగా, సి. హెచ్. లోకేశ్వరి నీ ఏకగ్రీవంగా ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల నందు 36 మంది వార్డు కౌన్సిలర్లు మరియు ఎమ్మెల్సీ డాక్టర్. మధుసూదన్ పాల్గొనడం జరిగినది అనంతరం, ప్రెసిడింగ్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ సి. హెచ్. లోకేశ్వరి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చైర్పర్సన్ కీ ప్రమాణ స్వీకారం చేయించడం అయినది

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ



**బనగానపల్లె, మే 19, ప్రభాతవార్తః** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంగి శ్రీఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవపేతంగా పల్లకీ మహోత్సవం నిర్వహించారు. ఈమేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించిపల్లకీ నందు కూర్చొండజేసి నంది మండపంలో వెచ్చెపుచేసి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకీ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లకీ సేవ అనంతరం స్వామిరి తీర్థప్రసాదాలను భక్తులకు అర్చకులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యానిర్వాహణ అధికారి బి చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యానారాయణశర్మ, లోకనాథ్‌శర్మ,చిన్న,దేవుడు, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్,ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్దంతి వేడుకలు

**ఆలూరు రూరల్, మే 19, ప్రభాతవార్త**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జ్యోతిబసు భవనంలో సోమవారం కమ్యూనిస్టుయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహిచారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కెపి.నారాయణస్వామి మాట్లాడుతూ పేద ప్రజల పక్షపాతి సుందరయ్య అని కొనియాడారు. తెలుగురాష్ట్రాల్లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడన్నారు. కులవ్యవస్థను నిరసించిన మహనీయుడన్నారు. తన 17వ ఏటనే స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారన్నారు. సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొని కారాగారాశిక్షను అనుభవించారన్నారు. అమీర్‌హైదర్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలోచేరారన్నారు. అమీర్‌హైదర్ ఖాన్ అరెస్టు తర్వాత పార్టీలో సుందరయ్య కీలక పాత్రను పోషించారన్నారు. రెండవ ప్రపంచ యుద్ధసమయంలో బ్రిటిషు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించినపుడు 1939 నుంచి 1942 వరకు అజ్ఞాతంలో గడిపారన్నారు. పార్లమెంటుకు సైకిలుపై వెళ్లేవారని, సుందరయ్య ప్రసంగాన్ని ఇతర సభ్యులు ఎంతో గౌరవి ంచేవారన్నారు. అలాంటి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీనాయకులు షాకీర్, ఈశ్వర్‌గౌడ్, నాగరాజు, విఠల్, డివైఎఫ్ఐ నాయకులు మైన, గోవర్ధన్, మహిళా సంఘం నాయకురాలు గౌసియాబీ, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మీనారాయణ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

**– ఉప సర్పంచ్‌గా కవిరెడ్డి కృష్ణ ఎన్నిక**

**– వార్డు సభ్యులకు, గెలుపుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేసిన ఉప సర్పంచ్**

**మద్దికెర, మే19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెర గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా కవిరెడ్డి కృష్ణను ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు మద్దతుగా ఉండి నా వెన్నంటే ఉండి నడిపించిన వార్డు సభ్యులకు, ఎంపీపీ అనితయాదవ్, డీఎస్, వైసీపీ పార్టీ మండలాధ్యక్షుడు మల్లికార్జునయాదవ్‌కు, పార్టీలకు అతీతంగా నా ఎన్నికకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నిక అనంతరం డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డప్పు వాయిద్యాలతో గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కవిరెడ్డి కృష్ణ ఎన్నిక కావడంతో పార్టీలకు అతీతంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సీలకు అన్నివిధాలుగా ఉపాధి అవకాశాలు కల్పించాలి

**–ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ**

**కర్నూలు హాస్పిటల్, మే 19, ప్రభాతవార్తః** ఎస్సీలకు అన్నివిధాలుగా అన్ని స్కీంల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ కర్నూలు జిల్లా కలెక్టర్‌కు, ఎస్సీ కార్పొరేషన్‌వారికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలకు ఎన్నోవిధాలుగా ఉపాధి అవకాశాలు కల్పించి వారి వెన్నుతట్టి ప్రోత్సహించడంలో ఆయనకే సాటి. మళ్లీ ఇన్నాళ్ళకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మన ఎస్సీ కులాలకు ఉపాది కల్పించి వారిని ప్రయోజకుల్ని చేయాలని తను సంకల్పించడం వల్ల ఎంతోమంది ఎసీస వారికి ఉప కులాల వారికి లబ్ది చేకూరుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో కూడ మమ్ముల్ని అన్నివ్యాపారాలకు సంబంధించిన స్కీముల్లో ఉంచాల్సిందిగా కోరారు. అదేవిధంగా తేదిని ఎక్స్టెండ్‌చేసి మరి కొంత మందికి ఉపాధి జరిగేటట్టు ఎస్సీ మరియు ఉప కులాలకు సంబంధించిన వారికి అందరికి న్యాయం చేకూర్చాలని కోరారు.

## సంఘ విద్రోహశక్తుల ఆటకట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఆళ్లగడ్డ, మే 19, ప్రభాతవార్తః** సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆళ్లగడ్డ పట్టణ సిఐ యుగంధర్ రూరల్ సిఐ మురళీదర్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం ఆళ్లగడ్డ పట్టణ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని పి చింతకుంట గ్రామంలో కార్డెన్ సెర్చ్ అపరేషన్‌నిర్వహించారు. రౌడీషీటర్లు అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి సరైన ధృవపత్రాలు లేని 22 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా సిఐలు యుగందర్, మురళీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆళ్లగడ్డపోలీస్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణ అలాగే నేరాలు నివారించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు అల్లర్ల జరగకుండా నివారించుటకుపోలీసులు ప్రజల కొరకుఉన్నారని భరోసా కల్పించడం కొరకు ఈకార్డెన్ సెర్చ్ అపరేషన్‌నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈసెర్చ్ అపరేషన్‌లో పోలీస్ అధికారులు సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలో అనుమానితులు, రౌడీషిటర్లు, నేరచరిత్ర గలవారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఏవరైనా చట్టవ్యతిరేకకార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కార్డెన్ అండర్ సెర్చ్ అపరేషన్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– పూరి గుడిసెలు, మట్టి మిద్దెల్లో ఉన్న వారు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి**

**– తహసీల్దార్ వెంకటరమణ**

**గడివేముల, మే19, ప్రభాతవార్త;** భారీ వర్షాల నేపథ్యంలో గడివేముల మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వెంకటరమణ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్పా ప్రజలు బయటికి వెళ్లకూడదన్నారు. మట్టి మిద్దెల ఇళ్లల్లో నివసిస్తున్న వారు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివసించరాదని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. వర్షాల కారణంగా ఏమైనా ప్రమాదాలు సంభవిస్తే సహాయ సూచనలు అవసరమైన వారికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ నంబర్‌లు 9866049144, 9398405441, 9381347961, 7993419744 నంబర్‌లను సంప్రదించాన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు.

## బాధితా కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుంది

**– పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ**

**– రూ.5 లక్షలు చెక్కు అందజేత**



**దేవనకొండ, మే19, ప్రభాతవార్త;** అనారోగ్య బాధితా కుటుంబాలకు టీడీపీ పార్టీ అండగా ఉంటుందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. మండలంలోని నేలతలమరి గ్రామానికి చెందిన హరిజన తగరం గోపాల్ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన రూ.5 లక్షల చెక్కును సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తగరం గోపాల్ అనే వ్యక్తి రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్య చికిత్స ఖర్చులకు రూ.12 లక్షలు అవసరం అవుతుందని ఆయన భార్య గత రెండు రోజుల క్రితం సీఎం నారా చంద్రబాబునాయుడు కర్నూలు పర్యటనలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, ఆలూరు టీడీపీ నియోజకవర్గ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి వినతి పత్రం అందించారు. అందుకు స్పంఇంచిన సీఎం వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి 24 గంటల్లోపే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆర్థ సహాయ చెక్కును వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, ఆలూరు టీడీపీ నియోజకవర్గ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కరగౌడ్ చేతులమీదుగా అందించామన్నారు. మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మాజీ ఎంపీటీసీ రామారావునాయుడు, మాజీ సర్పంచులు నాగరాజుగౌడ్, మల్లికార్జున్‌గౌడ్, గిడ్డయ్యగౌడ్, సర్పంచ్ చిన్నరామప్ప, టీడీపీ నాయకులు మల్లెపల్లి రంగడు, రాజశేఖర్‌గౌడ్, ఆస్పరి మాజీ ఎంపీపీ కృష్ణయాదవ్, చిట్టెన్న, రాజగోపల్‌గౌడ్ పాల్గొన్నారు.

## కడపలో జరిగే మహానాడుకు తెలుగు తమ్ములు అధిక సంఖ్యలో తరలిరాండి

**శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు,మే19,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి పార్టీ ఆద్వర్యంలో కడప జిల్లాలో ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఈనెల చివరిలో మహానాడు కార్యక్రమాని పెద్దఎత్తున్న టిడిపి పార్టీ పెద్దల సమక్షంలో జరుగుతున్న కార్యక్రమానికి శ్రీశైలం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణంలోని ఎంఎం ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ మహనాడు కార్యక్రమంలో స్వర్గీయ ఎన్‌టి రామారావు, మాజీ మంత్రి బుడ్డా వెంగళరెడ్డిల చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. అనంతరం నియోజకవర్గ సంక్షేమం, అభివృద్దిపై ఉద్దేశించి మాట్లాడారు... మహనంది మండలంలోని గాజులపల్లె సమీపంలో రూ.8కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామని గుర్తు చేశారు. బండిఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. వెలుగోడు మండల పరిధిలోని పెసరాయి మాదవరం మద్యలో నూతన రోడ్లను ఏర్పాటు చేసే దిశగా ప్రత్యేక ప్రణాళికలు సిద్దం చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తొందని వివరించారు. మండల పరిధిలోని సిద్దాపురం ఎత్తిపోతాల పథకం క్రింద మరో 6వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు దాదాపు రూ.20కోట్లు టెండర్లు పిలించేందుకు నిధులు మంజూరు చేయబోతున్నామన్నారు.మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి దమ్ముంటే రాజకీయ సన్యాశం చేస్తానని చెప్పిన మాటలు ఏమైయ్యాయని విమర్శించారు. 50వేల ఓట్ల మెజార్టీ రాకపోతే రాజకీయ సన్యాశం చేసుకుంటానని చెప్పిన మాటలు మూటలుగానే మిగిలాయన్నారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మళ్లీ ప్రజలో మాయమాటలు చెప్పేందుకు ప్రయత్నాలు చెప్పడం సరైంది కాదన్నారు. ఇలాంటి వారిని నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. రాబోయో రోజులో శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ది చేసేందుకు ముందుంటానని వివరించారు. ఈ సమావేశంలో కేసికేనాల్ రాష్ట్ర చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకులు యుగందర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజారెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల కన్వీనర్ కె.మొహ్మద్ అదం ఇవ్వాలి

**హాళగుంద మే 19, ప్రభాతవార్త :** ముస్లిం మైనారిటీల డిమాండ్ హాళగుంద మండలం తెలుగుదేశం పార్టీ హాళగుంద టిడిపి మండల కన్వీనర్ పదవిని ముస్లిం మైనార్టీ నాయకుడు కె మొహమ్మద్ ఆదం ఇవ్వాలని ముస్లిం మైనార్టీ నాయకుల కోరారు ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి తను పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు అందుకు పార్టీ అధిష్టానం గుర్తించి హాళగుంద మండల కన్వీనర్ పదవి ని ముస్లిం మైనార్టీ నాయకుడు అయిన కె.అదం ఇవ్వాలని కోరుతూ కష్టపడిన వ్యక్తిని గనక మా కమ్యూనిటీకి న్యాయం చేయాలని కోరుచున్నము మరియు గత 15 సంవత్సరాల నుంచి పార్టీ ని ప్రాణంగా భావించి ప్రతి కార్యక్రమం దగ్గరుండి అందరిని కలుపుకొని పనిచేస్తున్నారు సొంత వ్యాపారం వదులుకొని కుటుంబాన్ని వదులుకొని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు అంతే కాకుండా సమన్వయంగా కలుపుకొని మండల అభివృద్ధి కొరకు మరియు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా పనిచేస్తున్నారు అంతే కాకుండా గత ప్రభుత్వంలో అధికారం ఉన్నపుడు కొంత మంది నాయకులు మరియు కార్యకర్తలు పార్టీ ని విడి వేరే పార్టీ మరీనా ఇతను మాత్రం నా బ్లెడ్ యెల్లో బ్లెడ్ అనే ధీమా తో పార్టీ అభివృద్ధి కోసం పనిచేశారు ముఖ్యముగా గత 20 సంవత్సరాల నుంచి ముస్లిం సామాజిక వర్గానికి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం లభించలేదు అందువలన ముస్లిం మైనార్టీలు కూడా తెలుగుదేశం పార్టీ కి మనకు సరైన నాయకుని అవసరం ఉంది కనుక అధిష్టానం మరియు ఆలూరు తాలూకా ఇన్చార్జి ముస్లిం మైనార్టీల మీద మంచి అభిప్రాయం కూడా ఉంది అందుకే ఈసారి ముస్లిం మైనార్టీలకు సీనియారిటీ ప్రకారం కష్టపడే వ్యక్తి కె.అదం ఎన్నుకోవాలని ముస్లిం మైనారిటీల తరుపున కూర్చున్నాము, ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## హోళగుంద ధనాపురం రోడ్డు పనులు వెంటనే ప్రారంభించండి


**హాళగుంద మే 19, ప్రభాతవార్త :** హోళగుంద దానపురం రోడ్డు ప్రారంభించాలంటూ సీనియర్ టిడిపి నాయకుడు డిఎస్ భాష, మహమ్మద్ సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ మంత్రి మోల్య భరద్వాజ్ కు వినతి పత్రం ఇచ్చి డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందున రోడ్లు గుంతల మయంగా ఉన్నాయని వాహనాలు, ప్రజలు తిరగాలన్న అతి కష్టంగా ఉన్నదని ఆరోపించారు. దిన నిత్యం హోళగుంద మండలం నుండి వందల మంది ప్రజలు, రైతులు, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. వెంటనే కొత్త రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోడ్డు పనులు ప్రారంభిస్తే మండల ప్రజల రాకపోకలకు ఎంతో అనుకూలమవుతుందని అన్నారు. రోడ్డు అతుకులు , గతుకులు, గుంతల మయంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడి తమ ఊర్లకు చేరుకుంటున్నారని ఆవేదన చెందారు. రోడ్డు మరమ్మతు చేసి ప్రజల రాకపోకలకు సులభం చేయాలనీ సబ్ కలెక్టర్ మంత్రి మోర్యభానుద్వార్, ఆర్ అండ్ బి డి ఈ వెంకటేశ్వర్లకు విజ్ఞప్తి చేశారు. సబ్ కలెక్టర్ సమాధానం ఇస్తూ రోడ్డు పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని ప్రజలను రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని పేర్కొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా లాయర్ కృష్ణారెడ్డి

**బండిఆత్మకూరు, మే 19, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా సంతజూటూరు గ్రామానికి చెందిన లాయర్ కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం ఆత్మకూరులో జరిగిన మీని మహానాడులో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి బండిఆత్మకూరు మండల అధ్యక్షులుగా లాయర్ కృష్ణారెడ్డిని ప్రకటించారు. పార్టీలో కష్టపడి పనిచేసినవారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందన్నారు. మండల అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు. అనంతరం నూతన అధ్యక్షున్ని మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభినందనలు తెలిపారు. కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.

## వైభవంగా ఆంజనేయ విగ్రహ, ధ్వజ, బొడ్రాయి ప్రతిష్ట

**– పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న పత్తికొండ ఎమ్మెల్యే**



**దేవనకొండ, మే19, ప్రభాతవార్త;** మండలంలోని నేలతలమరి గ్రామంలో సోమవారం గ్రామస్తులు నూతనంగా నిర్మించుకున్న ఆంజనేయస్వామి జీర్ణోద్ధరణ దేవాలయంలో అశేష జనవాహిని మధ్య ఆంజనేయ విగ్రహ, కలశ, ధ్వజస్తంభ, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో హోమం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బంధుమిత్రులతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ నియోజకవర్గ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, మల్లెపల్లె రంగడు, నాగరాజుగౌడ్, రాజశేఖర్‌గౌడ్, గిడ్డయ్యగౌడ్, రాజుగోపాల్‌గౌడ్, విజయ్, శ్రీనివాసులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**– దేవనకొండలో ఘటన**

**దేవనకొండ, మే19, ప్రభాతవార్త;** దేవనకొండకు చెందిన రైతు గిడ్డిగారి ప్రకాష్(48) అప్పుల బాధతాళలేక సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. మృతుడి భార్య గిడ్డిగారి మంగమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గిడ్డిగారి ప్రకాష్‌కు గ్రామంలో సొంత పొలం 1.25 ఎకరాలు ఉండగా, కౌలుకు కొంత భూమిని తీసుకుని సాగు చేస్తున్నాడు. యేటా పంటలు రాకపోవడంతో పంటలకు చేసిన అప్పులు పెరిగిపోయాయి. పంటలకు చేసిన అప్పులు రూ.15 లక్షలు దాకా ఉన్నాయని, వాటిని ఎలా తీర్చాలని మదనపడేవాడు. సోమవారం ఇంటి వద్దనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య గిడ్డిగారి మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దేవనకొండ పోలీసులు తెలిపారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి విరాళం

**బనగానపల్లె, మే 19, ప్రభాతవార్తః** మండలంలోని పలుకూరు గ్రామంలో వడ్డెపేట కాలనీలో నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి గుడికి హైదరాబాద్‌లో వున్న వెల్దుర్థి మండలం పులదొమి గ్రామవాస్తవులు తెల్ల లక్ష్మన్న, లలిత దంపతులు రూ.20 వేలు వెంకటేశ్వరస్వామి దేవాలయానికి విరాళంగా వడ్డెర సంఘం సభ్యులకు అందజేశారు. వీరికి వీరి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని వడ్డెర సంఘ సభ్యులు కోరుకున్నారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు శిల్పి సుబ్బరాయుడు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ఆరుమంది ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉత్తర్వులు

**చాగలమర్రి, మే 19, ప్రభాతవార్త**

మండలపరిధిలో ఉపాధిహామీ పథకం క్రింద నూతనంగా ఆరుమంది ఫీల్డ్‌అసిస్టెంట్లకు ఉత్తర్వులు అందినట్లు ఎపిఓ ఖాసీం తెలిపారు. ఆయన సోమవారం స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలో ఆరు ఖాళీలు ఉండగా నంద్యాల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలమేరకు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో డి.వనిపెంటనరసింహుడు, మల్లివేములకు నందిని, చిన్నవంగలికి నర్సిరెడ్డి, చిన్నబోధనంనకు ఇదేశ్వర్‌రెడ్డి, చింతలచెరువుకు గోవిందరెడ్డికి ఉత్తర్వులు అందజేశామని ఎపిఓ తెలిపారు.

## కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్యకు ఘనవివాళి

**పగిడ్యాల, మే 19,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం సిపిఎం పార్టీ అధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వవర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా పి.పక్కీర్‌సాహెబ్ మాటాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ ఎంఎల్‌ఏగా, ఎంపిగా గెలుపొంది ప్రథమ పార్లమెంటు పార్టీ తరుపున ప్రతిపక్షనాయకుడుగా, అదేవిధంగా అసెంబ్లీలలో పార్టీ తరుపున ప్రతిపక్షనాయకుడిగా వ్యవహరించి ప్రజల మన్నలు చూరగొన్నారన్నారు. తెలంగాణ సాయుధపోరాటం, గాంధీగారితో కలిసి చేసిన ఉప్పుసత్యాగ్రహంలాంటి పోరాటాలుచేశారనీ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, త్యాగరాజు, మద్దమ్మ, మరియమ్మ, నాగమ్మ, నాగలక్ష్మమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం కార్డులను అందజేసిన మాజీ జెడ్పిటిసి చిమ్మె బిచ్చన్న

**పగిడ్యాల, మే 19, ప్రభాతవార్త :**

తెలుగుదేశంపార్టీ సభ్యత్వం కార్డులను నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, తెలుగుదేశం నాయకులు కర్ణం జయరాఘవ నాయుడు సోమవారం పగిడ్యాల మండలం బీరవోలులో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకోవడానికి యువకులు, యువతులు, వయోబేధంలేకుండా ముందుకు వస్తున్నారన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకోవడం వల్ల తమ పిల్లలను ఎన్‌టిఆర్ స్కూల్‌లో పేదవిద్యార్థులకు, అదేవిధంగా తల్లిదండ్రులు చనిపోయిన వారి పిల్లలు చదువుకునేందుకు పార్టీకార్యకర్తలకు అవకాశంకల్పించారన్నారు. కార్యకర్తలు అనారోగ్యానబారిన పడినప్పుడు, అదేవిధంగా జరగరాని ప్రమాదానికి జరిగినప్పుడు టిడిపి పార్టీ తరుపున రూ. 5లక్షలు పార్టీతరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేయడం జరుగుతుందన్నారు. నంద్యాల ఎంపి, టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో టిడిపి సభ్యత్వం చేసిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు కార్డులను అందజేయడం జరిగిందనీ మాజీ టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ చిమ్మె బిచ్చన్న, టిడిపి నాయకులు కర్ణం జయరాఘవనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసులు నాయుడు, టి.శివయ్య, వి.రమణారెడ్డి, బాబు, తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం తరహాలోనే కూటమి ప్రభుత్వం నల్లబర్లి, పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలి

– ఏపి రైతుసంఘం నాయకులు

**కల్లూరు, మే 19, ప్రభాతవార్త**




గత ప్రభుత్వం తరహాలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నల్లబర్లి, వైట్‌బర్లీ పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని ఏపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి పి.జగన్నాథం, కర్నూలు జిల్లా ఏపి రైతుసంఘం సహాయకార్యదర్శి దండ్‌బోతు శ్రీనివాసరావులు డిమాండు చేశారు. ఈ సందర్భంగా సోమవారం మీడియా సమావేశంలో జగన్నాథం మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు కొనుగోలులో కంపెనీలు సిండికేట్‌గా మారి రైతుల కష్టార్జితాన్ని దోచేస్తున్నాయన్నారు. కంపెనీల చేత పొగాకును కొనుగోలు చేయించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పొగాకు రైతులు దిక్కుతెలియక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి అన్నిరకాల పొగాకును కొనుగోలు చేసే విధంగా కంపెనీలపై ఒత్తిడి తీసుకరావాలని జగన్నాథం కోరారు. నందికొట్కూరు మండలంలో ఆ గ్రిమెంటు ప్రకారం కొనుగోలు చేయకపోవడ తో అనేక మంది రైతులు పొగాకు బస్తాలలో నింపి రోడ్డుమీదపోశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో గల పొగాకు కంపెనీ దగ్గరకు అమ్మటానికి తీసుకొస్తే నాణ్యత లేదని ధర తగ్గించడంతో పొగాకును తీసుకువెళ్లలేక తగులపెట్టిన ఘటనలు ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నల్లబర్లీ పొగాకు పండించిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. నల్లబర్లీ పొగాకును చాలావరకు రైతులే పండించారన్నారు. రైతులకు గుర్తింపుకార్డులు లేకపోవడం చేత బ్యాంకులు రుణాలు ఇవ్వలేదన్నారు. భార్యామెడలోని మంగళసూత్రాలు తాకట్టుపెట్టి అప్పుతీసుకొచ్చి పొగాకు సాగుచేశారన్నారు. పండించిన పొగాకు కొనుగోలు చేయడానికి కంపెనీలు ముందుకు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇంకా నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని ఆత్మహత్యలు చూడవలసి వస్తుందన్నారు. గతనెల వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమక్షంలో జరిగిన పొగాకు కొనుగోలు సమీక్షాసమావేశంలో నల్లబర్లీ పొగాకు కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం చేయరాదని, అగ్రిమెంట్ ఉన్నా లేకపోయినా పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదేశాలు జారీచేశారన్నారు. మంత్రి ఆదేశాలు ఇచ్చి పదిరోజులు పూర్తవుతున్నా ఒక కేజి పొగాకును కూడ కంపెనీలు కొనుగోలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయని పొగాకు కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కొనుగోలు చేయడానికి కంపెనీలు ముందుకు రాకపోతే రాష్ట్రప్రభుత్వమే ధరల స్థిరీకరణ క్రింద నిధులు కేటాయించి ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా గత సంవత్సరం చెల్లించిన ధరలకే నల్లబర్లీ పొగాకును కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు అన్ని రకాలుగా రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ముందుకు రాకపోతే పొగాకు పండించిన రైతులందరిని కూడకట్టి ఉద్య మం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఓర్వకల్లు మండల సిపిఐ సెక్రటరీ రమేష్, సిపిఐ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

: డాక్టర్ మల్లు వెంకటరెడ్డి

**నందికొట్కూరుటౌన్, మే 19, ప్రభాతవార్త :**



నందికొట్కూరు పట్టణంలో ఈనెల 22వ తేదీన హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, శ్రీ రామాలయం కోశాధికారి శిగరంబొట్ల శ్రీనివాసులు తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి పోస్టర్లను అవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి రోజున ఉదయం సీతారామాంజనేయ స్వామి మూల మూర్తులకు అభిషేకం, సింధూరాభిషేకం, అకు పూజ, విశేషార్చనలు, హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర శ్రీ రామాలయం నుంచి ప్రారంభమై శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయం, కెజి రోడ్డు నుంచి పగిద్యాల బైపాస్ రోడ్డు మీదుగా శాంతి టాకీస్ నుంచి తాలుకా కార్యాలయం చేరుకుటుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, విశ్రాంత జిల్లా వైద్యాధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు, బిజెపి నాయకులు శివారెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి.పై అవగాహన సదస్సు

**నందికొట్కూరు,మే 20,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి.(ఎయిడ్స్)పై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం నారాయణ కళాజాతర బృందం ద్వారా పట్టణంలోని కొత్తబస్టాండ్,మార్కెట్‌యార్డ్, కూరగాయల సంతలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు,సలహాలు, హెచ్.ఐ.వి.సంక్రమించే మార్గాలు, అందుబాటులో ఉన్న సేవలు,చికిత్సల కేంద్రాలు, సుఖరోగాల గురించి కళా జాతర బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాతర బృందం సభ్యులు,హాండ్స్ ప్రాజెక్టు బృందం మేనేజర్ నరసింహులు, సిబ్బంది సంతోషమ్మ, ఔట్రెస్ వర్కర్స్ మేరీ, పద్మ, నాగసరోజ, సులోచనమ్మ,ట్రన్స్‌జెండర్స్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్- ఎస్ఐ

**జూపాడుబంగ్లా, మే,20 ప్రభాతవార్త**



శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ ఆదేశాల మేరకు , ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ సూచనల మేరకు మండలంలోని మండ్లెం గ్రామంలో సోమవారం తెల్లవారు జామున నేర నివారణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాంగంగా సిఐ సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఎస్ఐ లక్ష్మీనారాయణ తన సిబ్బందితో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను నివారించడమే లక్ష్యంగా,గ్రామాల్లో ఎలాంటి గొడువలు అల్లర్లు జరగకుండా నివారించుటకు, ప్రజల కొరకే పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం కోసమే ఈ కార్డెన్ కార్డెసర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆపరేషన్లో గ్రామంలోని, రౌడీసీటర్లు, అనుమానితుల ఇండ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం 30క్వార్టర్ బాటిళ్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సంజీవ, పోలీసులు పాల్గొన్నారు.

# మండలానికి 300 క్వింటాళ్ల జీలుగలు మంజూరు

–మండల వ్యవసాయాధికారిణి సుమతి



**రుద్రరం, మే 19, ప్రభాతవార్త :** రుద్రవరం మండలానికి 300 క్వింటాళ్ల జీలుగలు మంజూరైనట్లు వ్యవసాయాధికారిణి సుమతి సోమవారం తెలిపారు. మండలంలో ఖరీఫ్‌లో వరి పంట సాగుచేసుకునే రైతులకు జీలుగలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో ఎక్కువశాతం వరిసాగుచేస్తున్నారన్నారు. ప్రస్తుతం 300క్వింటాళ్ల జీలుగలు మంజూరు కాగా మరో 300క్వింటాళ్లకు పైగా జీలుగలు మంజూరు అయితే రైతులకు ఇబ్బందిలేకుండ సర్దుబాటు చేయవచ్చునన్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్లో ఎక్కువశాతం రైతులు వరిసాగుచేస్తున్నారని, సాగుచేయడానికి ముందు అధికదిగుబడి వచ్చేందుకు జీలుగలు పచ్చిరొట్టె ఎరువుగా తయారై వరిపంటలకు పోషకాలను అందించడమే కాకుండ రైతులకు పంట దిగుబడి రావడంలో ఉపయోగపడతాయన్నారు. జీలుగలు సాగుభూమిలో చల్లుకునేందుకు రైతులు ఎదురుచూస్తున్నారని ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా మండలానికి సుమారు 600 క్వింటాళ్ల జీలుగలు మంజూరైతేనే అందరికి జీలుగలు అందుతాయని రైతులు అంటున్నారు. ప్రభుత్వం అరకొరగా మంజూరు చేస్తే రైతులు ఇబ్బందిపడే అవకాశముందన్నారు. ఉన్నతాధికారులు మండలానికి పూర్తిస్థాయిలో జీలుగలు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

# టిడిపి వెలుగోడు మండల ప్రసిడెంట్‌గా అబ్దుల్ కలాం

– వెలుగోడు పట్టణ అధ్యక్షులుగా మోమిన్ రసూల్

**వెలుగోడు, మే 19, ప్రభాతవార్తః**

సోమవారం ఆత్మకూరు పట్టణంలో జరిగిన మీని మహానాడులో వెలుగోడు మండల తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో ఎన్నిక చేసి ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ వెలుగోడు మండల అధ్యక్షునిగా మాజీ సర్పంచ్ ముల్లా అబ్దుల్ కలాంను ఎన్నిక చేసి ప్రకటించారు. గతంలో అబ్దుల్ కలాం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి విధులు నిర్వహించారు. వెలుగోడు పట్టణ అధ్యక్షునిగా మోమిన్ అబ్దుల్ రసూల్‌ను ఎన్నికచేసి ప్రకటించారు. ఈయన కూడ గతంలో వెలుగోడు పట్టణ అధ్యక్షునిగా విధులు నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తమపై నమ్మకం ఉంచి తమను ఎన్నిక చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం తమశక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన టిడిపి మండల నాయకులకు కార్యకర్తలకు కూడ కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వీరికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, బంధు మిత్రులు అభినందనలు తెలిపారు.

# వరికి ముందు పచ్చిరొట్ట సాగుచేయాలి

–50 శాతం సబ్సిడితో జీలుగ విత్తనాలు పంపిణి

–ఏవో పవన్ కుమార్

**వెలుగోడు, మే 19, ప్రభాతవార్తః** వరికి ముందు పచ్చిరొట్ట పైరు సాగుచేయాలని ఏవో పవన్ కుమార్ రైతులకు సూచించారు. 50 శాతం సబ్సిడితో జీలుగ విత్తనాలు ఆర్బీకెలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సోమవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతులకు పంటల సాగులో మెలకువలను వివరించారు. ఆశించిన ఫలసాయం సాధించాలంటే భూసారాన్ని కాపాడుకోవాలని పూర్తిగా రసాయనిక ఎరువులపై అధారపడితే నేలసారం దెబ్బతింటుందన్నారు. వెలుగోడు మండలానికి 185 క్వింటాళ్ళ జీలుగ విత్ ్తనాలు కేటాయించారనిచెప్పారు. క్వింటా ధర రూ.12,300లకు గాను 50 శాతం సబ్సిడితో రూ,6,150లు అలాగే జీలుగలు పూర్తిధర రూ.1230లు కాగ సబ్సిడి 615లు రైతు చెల్ ్లంచాల్సి ఉంటుందన్నారు. జీలుగ వేయడం ద్వారా భూమిలో పేరుకుపోయిన చౌడును తగ్ ్గంచవచ్చున్నారు. ఎకరాకు 10 నుండి 12 కిలోల విత్తనం ఇసుకతో కలిపి చల్లడం వల్ల పొలం అంతా సమయంగా పడుతుందని దీనిని పూత దశలో కలియదున్నడం వల్ల ఎకరాకు 9 నుండి 10 టన్నుల పచ్చిరొట్ట లబిసు ్తందని ఏవో ఈకార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది రామకృష్ణ, నాగమణి పలువురు పాల్గొన్నారు.

# నూతన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి


– రిటర్నింగ్ ఆఫీసర్ అనూరాధ

**మంత్రాలయం,మే 19,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అవసరమైతే నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్ అనూరాధ అన్నారు.సోమవారం స్థానిక రెవన్యూ కార్యాలయంలో గుర్తింపు కలిగినఅన్ని రాజకీయ పార్టీల నాయకులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ కౌతాళం,కోసిగి,పెద్దకడబూరు,మంత్రాలయం తదితర నాలుగు మండలాల్లో ఉన్న సుమారు 100 పంచాయతీ గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆధునీకరించడం,నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం,నూతన ఓటర్లను గుర్తించడం తదితర పనులపై ఆయా మండలాల తహశిల్దార్‌లలో నిర్లక్ష్యం వహించరాదన్నారు.అదేవిధంగా బిఎల్ఓలు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.18 సం.లు ని ఒడిన యువతీ,యువకులను నూతన ఓటర్లుగా నమోదుచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహశిల్దార్‌లు రవి,రుద్రగౌడ్, రజనీకాంత్‌రెడ్డి,గీతాప్రియదర్శిని.డిటి గురురాజారావు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సమస్యలు పరిష్కరించాలి

– మంత్రాలయం తహశిల్దార్ రవి

**మంత్రాలయం,మే 19,ప్రభాతవార్త:**



మండలంలోని ఆయా గ్రామాల విఆర్ఓలు ప్రజలు తెలియజేసిన పిజిఆర్ఎస్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు.సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో విఆర్ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న భూముల సమస్యలను పిజిఆర్ఎస్‌లో రైతులు తెలియజేస్తారన్నారు.కావున విఆర్ఓలు సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహించకుండా పరిష్కరించాలని కోరారు.అదేవిధంగా రేషన్‌కార్డులు, రేషన్‌బియ్యం సరఫరాలో అవకతవకలు లేకుండా చూడాలన్నారు. డిటి గురురాజా రావు,శశిశేఖర్,ఆర్ఐ ఆదాము విఆర్ఓలు ఆనందు,నరసప్ప,విజయశ్రీ,శ్వేత పాల్గొన్నారు.

# ఛలో విజయవాడ గోడ పత్రికను విడుదల చేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,మే 19,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మూడవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సంభంధించిన ఛలో విజయవాడ గోడ పత్రికలను నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య విడుదల చేశారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో నందికొట్కూరు తాలుకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరసరాజు మాట్లాడుతు రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సి.ఎం.పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హాజరు అవుతున్నందున ప్రతి ఉద్యోగి ఛలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు.ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న ఏకైక సంఘం ఏపిజిఈఏ అని ఆయన కొనియాడారు. సంఘం కార్యదర్శి భువనేశ్వరి, కోశాధికారి పి.రాముడు,ఉపాధ్యాక్షులు మమద్దిలేటి, గుట్టలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బారీ వర్షాల నేపద్యములోప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



**కోవెలకుంట్ల,మే 19,ప్రభాతవార్త :** రానున్నమూడు రోజల్లో బారీ వర్షాలు కురుస్తాయని అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీలుదారు ప్రవన్‌కుమారురెడ్డి చెప్పారు. సోమవారము రెవెన్యూకార్యాలయంలో విఅర్ఓలతో అయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మూడురోజుల్లో బారీ వర్షాలు కురుస్తాయని అందుకే అందరు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు అవసరము ఉంటే తప్ప ఎవరు బయటకు వెళ్లరాదని అలాగే మట్టి మిద్దెలు ఉన్న చోట ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని చెప్పారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరికి ఏమి జరిగిన వెంటనే కాల్ సెంటరుకు పోన్ చేయాలని చెప్పారు. దీనితో వెంటనే రెవెన్యూ సిబ్బంది అక్కడకు చేరుకుంటారని చెప్పారు.

# ఫ్యాన్ ఉక్క పోతతో సైకిల్ ఎక్కిన నొస్సం గ్రామస్తులు

**నొస్సం(కోవెలకుంట్ల) మే 19,ప్రభాతవార్త :**



బనగానుపల్లె నియోజక వర్గంలోని నొస్సం గ్రామంలో ప్యాన్ పార్టిలో ఉక్కపసోతకు తట్టుకోలేక గాదంశెట్టిరమణయ్య ,గాదంశెట్టి వెంకటేశ్వర్ల అద్వర్యంలో సైకిల్ ఎక్కారు. సంజామల మండలంలోని నొస్సం గ్రామంలో గాలిపోతుల పెద్దపుల్లన్న, వారి బందువులు, మరియు నారబోయినకృష్ణఈశ్వర్ మరియు వారి బందువులు, బెల్లల కొండయ్య వారి బందువులకు మంత్రి బిసి జనార్ధనరెడ్డి పార్టి కండువ కప్పి తెలుగు దేశంలోకి అహ్వానించారు.

# మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అదేశాలతో రోడ్డు పనులు ముమ్మరం

**కొలమిగుండ్ల, మే 19, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండలంలోని స్టేట్ బ్యాంకు వద్ద వర్షం వస్తే వర్షపునీరు కుంటగా ఉంటుందని తిరంగా ర్యాలీలో అక్కడికి వెళ్లి పరిశీలించి అధికారులకు అదేశాలు జారీచే యడంతో సోమవారం ఆర్అండ్‌బి అధికారులు రోడ్డు పనులు ప్రారంభించారు. స్థానికులు రోడ్డు పనులు ప్రారంభించినందుకు ఇక వర్షపునీరు రోడ్డుమీద నిలవదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చదవడం ద్వార జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

**పగిద్యాల, మే 19,ప్రభాతవార్త :** చదవడం ద్వార జ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ చదవడం వలప అనేక విషయాలు తెలుసుకొని తమ జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. చదవం వినడం చూడడం వలన పూర్తి జ్ఞానాన్ని పొందవచ్చనీ రోజు గ్రంథాలయానికి రావడం వలన విద్యార్థులకు ఏకాగ్రత పెరిగి చదివిన ప్రతి విషయాన్నిగుర్తుపెట్టుకోవచ్చన్నారు. తెనాలి రామలింగడి హస్యకథలలో 'దొంగలను మించిన దొంగ "అనే కథను విద్యార్థుల చేత చదివించి దాని భావమును గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులు క్రమం తప్పకుండ గ్రంథాలయానికి రావాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. విద్యార్థులు క్యారమ్స్, క్రికెట్ ఆటలు ఆడుకున్నారు.విద్యార్థులకు కూల్ డ్రింక్స్ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు.జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

–గిరిజన భూములోల అక్రమంగా గ్రీన్‌కో యాజమాన్యం

**నంద్యాల, మే 19, ప్రభాతవార్త :** సోలార్‌లో



భూములు కోల్పోయిన గిరిజన రైతులకు పరిహారం చెల్లించాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం నంద్యాల లో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార య్రక్రమంలో ఎల్కోతండా రైతులతో కలిసి జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్ జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్, రైతులు మాట్లాడుతూ నంద్యాల జిల్ ్లా గడివేముల మండలం ఎల్కోతండా గ్రామంలో 1972లో గిరిజన రైతులకు మజరా గ్రామమైన చనకపల్లె పొలిమేర సర్వేనెంబరు 795, 797, 802 సర్వేనెంబర్లలో ప్రభుత్వం పట్టాలు మంజూరు చేశారన్నారు. వన్‌బి అడంగల్ పట్టాపాసుపుస్తకాలు రైతుల పేరు మీద ఉండటంతో తాతముత్తాతల కాలం నుంచి గిరిజనులు భూములను వ్యవసాయం చేసుకుంటూ ఈ భూమిమీదే ఆధాపడి జీవిస్తున్నామన్నారు. 2023లో గ్రీన్ కో ప్రాజెక్టు సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు అప్పటి తహశీల్దారు శ్రీనివాసులు గిరిజన రైతుల పొలాలను సోలార్ కంపెనీ వారికి అప్పగించారన్నారు. హైకోర్టు ఉత్తర్వులతో తమకు పనిలేదంటూ సోలార్ యాజమాన్యం,అధికారులు ప్రవర్తిస్తున్నారన్నారు. ఎలాగేనా మాకు న్యాయం చేయాలని నంద్యాల జిల్లా కలెక్టరుకు పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశామన్నారు. 8మంది రైతులు 25ఎకరాల వ్యవసాయభూమిని వారి పేరిట ఆన్‌లైన్‌లో ఎక్కించుకుని మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని గిరిజనులను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని గిరిజన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కోతండా రైతులు పాల్ ్గన్నారు.

# మాన్యం భూముల వేలం పాటలో గత సంవత్సరం కంటే తగ్గిన ఆదాయం

**పాములపాడు (రూరల్), మే 19, ప్రభాతవార్తః** పాములపాడు గ్రామంలో శ్రీచెన్నకేశవస్వామి దేవస్థాన భూములు, శ్రీచౌడేశ్వరీ దేవత దేవసా ్థభూములు, శ్రీ నాగలింగేశ్వరస్వామి దేవస్థాన భూములుసోమవారం చౌడేశ్వరీ ఆలయం వద్ద దేవాదాయశాఖ ఈఓ వెంకటరమణ ఆ శాఖ సిబ్బందితోకలిసి వేలం పాటలు నిర్వహించారు. మొత్తం దేవుని మాన్యం 63.14 ఎకరాల భూములను వేలం వేయగా గత సంవత ్సరం కంటే రూ.4,11,000 ఆదాయం తగ్గినట్లు ఈవో తెలిపారు. గత సంవత ్సరం రూ.6,87,000 ఆదాయం రాగా ఈసంవత ్సరం రూ.2,76,000 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు నారాయణ పాల్గొన్నారు.

# దైవందిన్నెలో ఘంగా కనకదాసు విగ్రహప్రతిష్ఠ

**కల్లూరు, మే 19, ప్రభాతవార్త**



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని దైవందిన్నెలో కనకదాసు విగ్రహప్రతిష్ఠాపనలో కురువసంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, కర్నూలు జిల్లా కురువసంఘం ప్రధానకార్యదర్శి రంగస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడిసెశివన్న సోమవారం మాట్లాడుతూ శ్రీభక్తకనకదాసు విగ్రహం ఏర్పాటుచేసిన దైవందిన్నె గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారంకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంల ఓ పెద్దఎత్తున కులస్తులు పాల్గొని విజయవంతం చేయడం పట్ల గుడిసెశివన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలుజిల్లా కురువసంఘం ఉపాధ్యక్షులు తిమ్మాపురం ఉరుకుంద ఆంజనేయులు, హంపయ్య, కోశాధికారి కెసి.నాగన్న, సహాయకార్యదరి ్శ కొత్తపల్లె దేవేంద్ర, పుల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేయాలని గ్రీవెన్స్‌లో వినతి పత్రం

**నందికొట్కూరు,మే 19,ప్రభాతవార్త:** పట్టణంలోని ఉన్న సీడ్స్ మరియు ఫెస్టిసైడ్స్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలను మందులను తనిఖీలు నిర్వహించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు,జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదికలో తహసిల్దార్ బి.శ్రీనువాసులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఖరీఫ్ సీజన్ మొదలు అవుతున్న క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు సాగు చేసే మొక్క జొన్న,పత్తి,వరి,మిరప,తదితర పంటల విత్తనాలను పట్టణ కేంద్రంగా సీడ్స్ దుకాణాలలో విక్రయాలు జరుగుతున్నాయని, ఇప్పటికే సీడ్స్ దుకాణాలలో మరియు గోదాములలో దిగుమతి చేసుకుంటున్న వివిధ రకాల కంపెనీలకు చెందిన సీడ్స్‌ను వ్యవసాయశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి నమూనాలను సేకరించి పరీక్షించిన తరువాత రైతులకు అమ్మేలా చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని విత్తనాలను మరియు ఫెస్టిసైడ్స్‌ను అమ్మే దుకాణాలను గుర్తించి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోతే రైతుల పక్షాన సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు.

# సంస్కరణల పేరుతో విద్యారంగం నిర్వీర్యం

**ఆలూరు,మే 20,ప్రభాతవార్త:** సంస్కరణల పేరుతో



ప్రభుత్వం తీసుకంటున్న నిర్ణయాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఉపాధ్యాయయ ఐక్యవేదిక నాయకులు నాగరాజు,బసవరాజు అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ప్రతివారం జరుగుతున్న అన్ని సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోకుండా మరియు సమీక్ష చేయకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటు ఉత్తర్వులు ఇవ్వడం సరైంది కాదని ఉపాధ్యాయ సంఘాలు బావిస్తున్నయని వారు తెలిపారు. త్వరలో జరిగే పదోన్నతులు, బదిలీలపై ప్రభుత్వం సంఘాల అభిప్రాయం మేరకు అందరికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. 21వ తేదీ డిఈఓ కార్యాలయాల ముట్టడి, 23న డడైరెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఎడ్యుకేషన్ కార్యాలయాల ముట్టడి, అన్ని పాఠశాలలో రెండు మాధ్యమాలు కొనసాగించాలి, ప్రాథమిక పాఠశాలలో 1:45 నిష్పత్తిని కొనసాగించాలి,ప్రాథమిక పాఠశాలలో 1:30 నిష్పత్తిని కొనసాగించాలలి, ఫౌండేషన్ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి తదితర డిమాండ్ల సాధనకై ఐక్య వేదిక సంఘం పోరాడుతుందని వారు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎస్టీయు నాయకులు రాజు, యు.టి.ఎఫ్.జిల్లా కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో ఎంపిడిఓ సమీక్షా సమావేశం

**రుద్రవరం, మే 19, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్రవరం మండల పరిషత్ సమావేశ భవనం నందు సోమవారం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి మండలంలోని అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శులకు ఇన్ క్లోరినేషన్ గురించి అవగాహన కల్పించారు. క్లోరినేషనల్ టాబ్లెట్లు ఏవిధంగా వినియోగించాలో తెలియజేశారు. ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల చుట్టూ మురుగునీరు లేకుండ శుభ్రంగా ఉంచుతూ ప్రజలకు నిరంతరం సురక్షితమైన నీరు అందించాలని సూచించారు. అలాగే మన మిత్ర క్యాంపెయిన్ సర్వే, వర్క్‌ఫ్రంహోం, హోస్‌ఓల్డ్‌జియోట్యాంగింగ్ సర్వే, ఆధార్‌లేని పిల్లల వివరాలు, ఎన్‌పిసిఐ అకౌంట్స్ టేకెన్ రిపోర్టు, వాహనమిత్ర ఆధార్‌సీడింగ్, పిజిఆర్ఎస్ ఫీడింగ్, డెయిలీ అటెండెన్స్, తదితర సర్వేలపై సర్వేలు ఏ విధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకుని ఎంపిడిఓ సూచనలు, సలహాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎఓ సుబ్రమణ్యం, పిఆర్ ఎఇ కమాల్‌సాహెబ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుబ్రమణ్యం, ఇంచార్జి ఇఓపిఆర్‌డి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# కనువిందుగా సాగిన లక్ష్మీ, గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం

– ముగిసిన వాసాపురం వెంకటేశ్వరస్వామి తృతీయ వార్సికోత్సవ వేడుకలు

**రుద్రవరం, మే 19, ప్రభాతవార్త**

మండలకే ంద్రమైన రు ద్రవరం సమీపంలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి, మానససరోవర లింగేశ్వరస్వాముల తృతీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ముగిశాయి. వేడుకల్లోభాగంగా ఉదయం ఆలయప్రధాన అర్చకులు వారణాసిగోపిశర్మ, శివయ్యల ఆధ్వర్యంలో వేదపండితులు వాసాపురం వెంకటేశ్వరస్వామి, లక్ష్మీ్మ, గోదాదేవిలకు ప్రత్యేక అభిషేక, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భారీగా హాజరైన భక్తుల సమక్షంలో లక్ష్మీగోదాదేవిసమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం నయనానందకరంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని స్వాములకు నిర్వహించిన పట్టువస్త్రాలు, పుష్పాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అర్చకులు నిర్వహించిన పెండ్లితంతు వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళ్యాణోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. తృతీయ వార్షికోత్సవంలో భాగంగా ఆలయనిర్వాహకులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను, ఉపదేశాలను నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులందరికీ నిర్వాహకులు, ఆలయకమిటీ వారు అల్పాహారం, భోజనవసతిని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగతలమధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్‌వి.రంగనాయకులుశెట్టి, కోశాధికారి కానాల ఈడిగె నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాల గ్రామంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

–14 క్వార్టర్ బాటిళ్లు, 8 మోటార్ సైకిళ్లు స్వాధీనం

**పాములపాడు (రూరల్), మే 19, ప్రభాతవార్తః** పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని అనుమానిత ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తుల ఇళ్ళల్లో నేర చరిత్ర ఉన్న వారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. 14 క్వార్టర్ బాటిళ్లను ఎలాంటి పత్రాలను లేని 8 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇస్కాల గ్రామంలోని ప్రధాన సెంటర్‌లలో సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టివారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్తవ్యక్తులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వరాదన్నారు. అనుమానిత వ్యక్తులున్నా, గ్రామంలో చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రహదారి సూత్రాలు పాటించి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ,హెడ్‌కానిస్టేబుల్ ్స రామేశ్వర్‌రావు, రమణ, కానిస్టేబుల్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కొత్తపల్లె, మే 19, ప్రభాతవార్తః** గ్రామీణ ప్రాంతాల ప్రజల భారీవర్షాలు వంటి ప్రకృతి వైపరిత్యాల సమయంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్‌ఉమా రాణి సూచించారు. ఆమె సోమవారం మాట్లాడుతూ పిల్లలుఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలుపాటించాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉండరాదన్నారు. వారు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు చేరాలన్నారు. వర్షాల కారణంగా ఏమైనా ప్రమాదం సంభవిస్తే సహాయసూచనలు అవసరమైతే కొత్తపల్లె తహశీలా ్దర్ కార్యాలయం టోల్‌ఫ్రీ నం.9573511094, 9000879001, 8187889196 సంప్రదించాలన్నారు.

# పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయండి : మంత్రి టీజీ భరత్

**- పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత వారిదే బాధ్యత**

**కర్నూలు మున్సిపల్, మే 19, ప్రభాతవార్త:** నగరంలో పారిశుద్ధ్యపనులు మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ రత్ పారిశుద్ధ్యపర్యవేక్షక సిబ్బందిని అదేశించారు. సోమవారం ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో కమిషనర్ ఎస్‌రవీంద్రబాబుతో కలిసి పారిశుద్ధ ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు, మేస్త్రీలతో పారిశుద్ధ్యంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈసంద ర ్బంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు ఎక్కవ అయ్యాయని వాటిపై పర్యవేక్షక సిబ్బంది ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పునరావృతం అవుతున్నసమస్యలు ఫిర్యాదులు వచ్చేంత వరకు వేచిఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదేశించారు. రానున్న రోజుల్లో పారిశుద్ధ్యం మెరుగుపడకపోతే ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సబంధిత సిబ్బందిదే బాధ్యత అని వారిపైచర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కమి



షనర్ రవీ ంద్రబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ పట్టణ ప్రణాళిక విభాగల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మురుగుకాల్వపై అక్రమణలు, కాల్వలు, ఎత్తు తక్కువలను సరిచేయిచుకునే బాధ్యత పారిశుద్యపర్యవేక్షకసిబ ్బంది తీసుకోవాలని అదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ వందశాతం చేపట్టాలని రహదారులపై మురుగుకాల్వల్లో చెత్తా చేదారం వేస్తే కలిగే అనర్థాలు ప్రజల్లో విస్మృత అవగాహన కల్పించాలని అదేశించారు. సమావేశంలో ప్రజారోగ్యధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, పారిశుద్ధ్యపర్యవేక్షక అధికారి నాగరాజు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుగ్గన శేషారెడ్డి జయంతి వేడుకలు

**: ఆశయాలు కొనసాగిద్దామన్న బుగ్గన అర్జున్‌రెడ్డి**

**డోన్, మే 19, ప్రభాతవార్త**

రావు బహదూర్ శేషారెడ్డి 139వ జయంతి వేడుకలను డోన్ పట్టణంలో సోమవారం వైకాపా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో ఏర్పాటుచేసిన శేషారెడ్డి విగ్రహానికి అర్జున్‌రెడ్డితోపాటు పార్టీనాయకులు పూలమాలలువేసి



అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ప్రజలకు ఏవిదంగా సేవ చేయాలన్న దానిపై శేషారెడ్డి చూపిన మార్గాన్ని తాము అద్యయనం చేసుకుని ఆచరిస్తామని మాటిచ్చారు. డోన్ నియోజకవర్గంలో ఎన్నో శాశ్వితమైన అభివృద్ధి కార్యక్రమాలను సొంత డబ్బుతో వెచ్చించి అప్పట్లోనే చేపట్టినవాటిని ఈ సందర్భంగా పార్టీ నాయకులు గుర్తు చేసారు. కార్యక్రమంలో మీట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, సీనియర్ న్యాయవాది నాగభూషణ్‌రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ఆర్‌యి రాజవర్ధన్, దినేష్‌గౌడ్, మండల వైకాపా కన్వీనర్ సోమేష్‌యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జాకీర్‌హుస్సేన్, కౌన్సిలర్లు, నాగేంద్ర, ఆర్ట్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## హాలహర్వి గ్రామ తెదేపా అధ్యక్షుడుగా ఎం ఎర్రన్న ఎన్నిక

**ఎమ్మిగనూరు రూరల్ మే 19 ప్రభాతవార్త;**



పట్టణంలో హెచ్ బి ఎస్ కాలనీ నారాయణ స్కూల్ ఎదురుగా ఉండే కెమిస్ట్రీ భవనము నందు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కమిటీలు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నందవరం మండలంలోని వివిధ గ్రామ కమిటీలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. హాలహర్వి గ్రామ టిడిపి అధ్యక్షులుగా యం యర్రన్న, ఉపాధ్యక్షుడిగా బోయ గోవిందు లను ఎన్నుకున్నారు. సోమవారం ఈ సందర్భంగా హాలహర్వి గ్రామా తెదేపా అధ్యక్షులుగా ఎన్నికైన ఎం ఎర్రన్న మాట్లాడుతూ నాకు అప్పచెప్పిన బాధ్యతను పార్టీలో అందరిని కలుపుకొని పార్టీ అభివృద్ధి కృషి చేస్తానని, నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సరఫరాల గొడం పాయింట్ తనిఖీ



**ఆదోని మే 19 ప్రభాతవార్త :** పౌర సరఫరాల గొదం పాయింటను సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య, మరియు ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గొదంలో ఉన్న రేషన్ నిల్వ, మరియు రికార్డ్స్, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే పక్రియలో ఏటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు, ఉప తహశీల్దారు రవీంద్ర రెడ్డి, పౌరసరఫరాల ఉప తాసిల్దార్ వలి భాష, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఆర్ బి కే ద్వారా నాణ్యమైన జొన్నలు

**: కనీస మద్దతు ధరపై కొనుగోలు. జిల్లా జాయింట్ కలెక్టర్**



**ఆదోని రూరల్ మే 19 ప్రభాతవార్త :** రైతు సేవ కేంద్రాల ద్వారా నాణ్యమైన జొన్నలు (బియర్డ్ జొన్న) కనీస మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. సోమవారం ఆదోని మండలం బసాపురం గ్రామంలో రైతు సేవ కేంద్రంలో జొన్న రైతులతో జిల్లా జాయింట్ కలెక్టర్ జొన్న కొనుగోలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని మండలంలో బసపురం, పెద్ద హరివాణం, చిన్న గోనెహాలు, సంతేకుడ్లురు, గ్రామంలో 68 జొన్న రైతులను గుర్తించి, సుమారు 2వేల క్వింటల్‌కి అనుమతి మంజూరు చేశామని జొన్నలను ప్రభుత్వం నాణ్యత పరిణామాలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాలు సంస్థ ఆధ్వర్యంలో రైతుల నుండి 202425 సీజన్ లో నాణ్యమైన జొన్నలు (బియర్డ్ టైప్) కనీస మద్దతు ధర రూ. 3371/క్వింటల్‌కి కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, తహశీల్దార్ శివ రాముడు, వ్యవసాయ శాఖ అధికారి బాల వర్ది రాజు, ఆదోని మండలం వ్యవసాయ శాఖ అధికారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భువనేంద్రతీర్థుల ఆరాధన వేడుకలు



**మంత్రాలయం, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం, రాజోలిలో వెలసిన శ్రీ భువనేంద్రతీర్థుల ఆరాధన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మంత్రాలయం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు చేశారు. మూలరాముల పూజలు నిర్వహించారు. మంగళ హారతులు ఇచ్చి తరలివచ్చిన భక్తులను తీర్థ ప్రసాదాలతో ఆశీర్వదించారు. భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. అలంకార సంతర్పణ పూజలు చేశారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి..

**ప్యాపిలి మే19 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఈతకు ఎస్.రంగాపురం గ్రామంలో ఈతకు వెళ్లి బాలుడుబండమీది చరణ్ (10) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఐదవ తరగతి చదివి సెలవులు రావడం వల్ల ఇంటి వద్ద ఉన్న చరణ్ గ్రామంలో ఉన్న కుంటలో ఈతకు వెళ్ళి మృతి చెందటంతో తల్లితండ్రులు పడుతున్న వేదన వర్ణాతీతం. తమకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని, ఉన్న ఒక్క కుమారున్ని కోల్పోయామని తల్లితండ్రులు రోదిస్తున్నారు. తండ్రికి బాలుడు చేదోడు వాదోడుగా ఉండేవాడని, ప్రజలు తెలిపారు...

# అంగరంగ వైభవంగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ వెండి రథోత్సవం..

- **అవేష జనవాహిని మధ్య ముందుకు కదిలిన రథ చక్రాలు**
- **లక్ష్మమ్మవ్వ నామస్మరణతో మార్మోగిన పురవీధులు**
- **రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారథి, అధికారులు**
- **డీయస్పీ హేమలత ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు**



**ఆదోనిలీగల్, మే19, ప్రభాతవార్త;**

ఆదోని ప్రజల ఇలవేల్పు శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ 93వ వెండి రథోత్సవం సోమవారం ఆలయ నిర్వాహకులు రాచోటి రామయ్య ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య కన్నుల పండువగా జరిగింది. డోలు, సన్నాయిల మధ్య లక్ష్మమ్మవ్వకు జై అనే నామస్మరణతో రథోత వ్ససం ముందుకు సాగింది. నాలుగు గంటల పాటు రథోత్సవాన్ని పురవీధులగుండా దర్శించి అవ్వవారిని దర్శించుకున్నారు. రథం ముందు మూసానహళ్లి గ్రామ చిన్నారులు, మహిళలు కలశాలతో ముందుకు సాగారు. వెండి రథోత్సవంలో శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ బంగారు విగ్రహాన్ని కొలువుదీర్చి పురవీధుల్లో భక్త జన సందోహం మధ్య అవ్వా సేవాసమితి సభ్యులు లాగారు.

**– గోడంబి, బాదామిలతో అలంకరణ**

శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ విగ్రహానికి తెల్లవారు జామున క్షీరాభిషేకం, పట్టు వస్త్రాలు, పూల అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా గోడంబి, ద్రాక్ష, బాదామిలతో అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం



కల్పించారు. వేకువజాము నుంచి రాత్రి 11 గంటల వరకు పట్టణ, గ్రామీణ భక్తులు, కొత్తగా పెళ్లి అయిన జంటలు అవ్వవారిని దర్శించుకున్నారు.

**– లక్ష్మమ్మవ్వ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్, డీయస్పీ**

మహాయోగి లక్ష్మమ్మవ్వ వారిని ఆదోని కూటమి ఎమ్మెల్యే పార్థసారథి, సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, డీయస్పీ హేమలత దర్శించుకున్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్, డీయస్పీలను శాలువాతో సన్మానించారు. అవ్వవారి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతియేటా లక్ష్మమ్మవ్వ వారి రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. అవ్వ వారి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. వచ్చిన భక్తులకు అల్కూరుమత మహర్షి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీయస్పీ హేమలత ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుంది

**-ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**ఆళ్లగడ్డ, మే 19, ప్రభాతవార్త:** పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని టిడిపి ప్రభుత ్వం న్యాయం చేస్తుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. సోమవారం పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఆళ్లగడ్డ నియోజకవర్గ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్బంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని ఈరోజు టిడిపి ప్రభుత్వం వచి ్చందని చాల మంది సంతోషపడు తున్నారు. తాలూక సమస్యల కోసం గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతిఒక్కరు సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి కచ్చితంగా పనులు అయ్యేలా చూస్తామన్నారు. వైసీపీ ప్రభుత ్వంలో లాగ కాకుండా ప్రతిఒక్క కార్యకర్తకు ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వైసీపీ నాయకులు చాల సార్లు మాకు రాయబారం పంపారని 60 శాతం, 40 శాతం వర్కులు చేస్కోని అని కానీ మేం ఏరోజు కూడ వారి చెప్పినమాటలకు సమాధానం ఇవ్వలేదన్నారు. నేను మళ్లి చెబుతున్నాను ఈ గెలుపు నాది కాదు ప్రజల గెలుపు అని ప్రజాసేవకోసమే పనిచేస్తానని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో తాలూక లోని 6 మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హత్య కేసు నిందితులు అరెస్ట్




**హాలహర్వి, మే19, ప్రభాతవార్త;**

మండలంలోని అమృతాపురం గ్రామంలో సంచలనం సృష్టించిన హత్య కేసులో ప్రధాన నిందితుడు సోమన్నను ఆదివారం పోలీసులు అరెస్టు చేసిన విషయం విధితమే. అదే కేసులో నటరాజగౌడ్, ధనుంజయ, చాకలి నాగరాజు, భోగప్ప, హరిజన ఈరన్నలను ఐదు మంది నిందితులను సోమవారం హాలహర్వి పోలీసులు అరెస్టు చేశరు. ఈ సందర్భంగా ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, హాలహర్వి ఎస్ఐ చంద్ర మాట్లాడుతూ అమృతాపురం గ్రామంలో గత నెల 25వ తేదీన అమృతాపురం గ్రామానికి చెందిన కంటినేని పెద్ద వెంకటేష్ అనే వ్యక్తిని చేసిన విషయం విధితమే. ఆ కేసులో ఐదు మంది నాటరాజగౌడ్, ధనుంజయ, చాకలి నాగరాజు, భోగప్ప, హరిజన ఈరన్నలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. మృతుడు పెద్ద వెంకటేష్ వద్ద సోమప్ప రూ.2.50 లక్షలు తీసుకున్నాడని తెలిపారు. కొన్నేళ్లకు వడ్డీతో కలిసి రూ.4 లక్షలు అయ్యిందని, అప్పు చెల్లించాలని పెద్ద వెంకటేష్ సోమన్నపై ఒత్తిడి చేయడంతో సోమన్న రూ.3 లక్షలు చెల్లించాడని తెలిపారు. ప్రామిసరీ నోటు మళ్లీ ఇస్తానని చెప్పి పెద్ద వెంకటేష్ కొన్ని కొన్ని రోజుల తర్వాత మాట మార్చి ప్రామిసరీ నోటుతో వెంకటేష్ సోమన్నపై కోర్టులో కేసు వేశాడని తెలిపారు. దీంతో సోమన్న గ్రామం వదిలి అనంతపురం జిల్లా శెట్టూరు గ్రామంలో పొలం కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. అప్పు చెల్లించాలని సోమన్నపై పలుమార్లు పెద్ద వెంకటేష్ దౌర్జన్యం చేశాడని తెలిపారు. అమృతాపురంలో ఉన్న సోమన్న పొలాన్ని పెద్ద వెంకటేష్ దౌర్జన్యంగా ఆక్రమించుకుని సాగు చేసుకునేవాడని తెలిపారు. అమృతాపురం గ్రామానికి చెందిన నటరాజుగౌడ్ హొళగుంద గ్రామానికి చెందిన చాకలి నాగరాజు, కర్ణాటక ఉత్తనూరు గ్రామానికి చెందిన భోగప్పలతో పెద్ద వెంకటేష్‌ను హత్య చేయించడానికి సోమన్న ఒప్పందం కుదుర్చుకున్నారు. గత నెల 25వ తేదీన అమృతాపురం గ్రామ సమీపంలో పశువులు లేపడానికి వెళ్లిన పెద్ద వెంకటేష్‌ను వేట కోడవళ్లతో నరికి చంపారని వెల్లడఇంచారు. ఈ హత్య కేసులో ఐదు మంది నటరాజగౌడ్, ధనుంజయ, చాకలి నాగరాజు, బోగప్ప, హరిజన ఈరన్నలను నిందితులుగా గురితంచి కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## యాగంటి సన్నిధిలోమాజీ ఎమెల్యే సతీమణి కాటసాని జయమ్మ పూజలు

**బనగానపల్లె, మే 19, ప్రభాతవార్త:**




మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్లను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ఉమా మహేశ్వరస్వామి సన్నిధికి వచి ్చ శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ ప్రధాన అర ్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, దేవేంద్ర శర్మ, చిన్న, దేవుడు, ప్రవీణ్ శర్మలు తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీశైలం నియోజకవర్గంలో తిరంగ యాత్ర విజయవంతం

**: ప్రభుత్వ ఉద్యోగులు జనసేనా, బిజెపి, టిడిపి నేతలు హాజరు**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాతో ప్రారంభం**
**: నంద్యాల టర్నింగ్ నుంచి గౌడ్‌సెంటర్ వరకు ర్యాలీగా వచ్చిన భారత జాతి ముద్దుబిడ్డలు**
**: దేశం కోసం ప్రాణాలర్పించిన మురళినాయక్ చిత్రపటానికి ఘన నివాళ్లులు**





**ఆత్మకూరు, మే19, ప్రభాతవార్త:**

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా ముష్కర పాకిస్తాన్‌పై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూరు విజయవంతంగా అయిన సందర్భంగా సోమవారం శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పురపాలక సంఘంలో నియోజకవర్గ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆద్వర్యంలో తిరంగయాత్రను విజయవంతంగా జరిగింది. ముందుగా ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి జాతీయ జెండాను చేత పట్టుకోని వేలాదిగా యాత్రలో పాలుపంచుకున్న మాజీ సైనికులు, అధికారులు, రైతులు, యువ జనులు, కర్షక కార్మిక వర్గాలు, మహిళలు ఎన్‌డిఏ కూటమి నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నంద్యాల టర్నింగ్ నుంచి గౌడ్ సెంటర్ వరకు భారత మాతకు జై అంటూ నినాదాలు చేస్తూ రా ్యలీ ముందుకు వెళ్లారు. అనంతరం గౌడ్ సెంటరులో యుద్ధంలో వీరమరణం పోందిన మురళినాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఏ బుడ్డారాజశేఖరరెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్‌పై భారత్ జరిపిన ఆపరేషన్ సిందు విజయవంతం కావడం గొప్ప విషయమన్నారు. యుద్దలో పాలుపంచుకున్న త్రీవిద దళాలలకు శ్రీశైలం నియోజకవర్గ ప్రజల నుంచి అభినందనలు తెలిపారు. భారత సైనికుల సేవలను త్యాగాలను గుర్తించుకుంటూ భారత జాతి ముద్దు బిడ్డలు దేశం కోసం యుద్దానికి సైనికుల్లా పనిచేసేందుకు సిద్దంగా ఉండాలని వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, పస్పిల్ మున్నా, యుగందర్‌రెడ్డి, కమీషనర్ రమేష్‌బాబు, తహశీల్దార్ రత్నరాధిక, జనసేనా, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న తెలంగాణా మంత్రి సీతక్క



**శ్రీశైలంప్రాజెక్టు, మే19, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు తెలంగాణా మంత్రి సీతక్క కుటుంబ సతిసమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. మంత్రికి ఏర్పాటు చేసిన అతిథి గృహం వద్ద పోలిసు గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి వారు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోవడంతో వారికి ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ అధికారులు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, లడ్డు ప్రసాదములను అందజేసారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.

## ఉపాధి కూలీ మృతి



**కొత్తపల్లె, మే 19, ప్రభాతవార్త:**

పని ప్రదేశంలో హై బీపికి లోనై ఓ ఉపాధి కూలీ మృతిచెందిన సంఘటన కొత్తపల్లె మండలంలోని ఎర్రమఠం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక కూలీలు తెలిపిన వివరాల మేరకు గ్రామానికిచెందిన గొల్ల శివన్న (63) సోమవారం ఉదయం గ్రామ శివారుల్లో జరుగుతున్న ఉపాధి కూలీ పనులకు వెళ్లాడు. పనిచేస్తుండగానే అధిక రక్తపోటుకు గురై తీ వ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే స్థానికులు ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. అక్కడ చికిత్సనందించి మెరుగైన వైద ్యం కోసం 108లో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## జీడీపీకి చేరిన వరద నీరు




**గోనెగండ్ల, మే, 19, ప్రభాతవార్త**

గాజులదిన్నె ప్రాజెక్టు కు సోమవారం సాయంత్రం కు కొద్ది పాటి వరద నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు లో 373.32 అడుగుల నీరు ఉంది. గత రెండు రోజులుగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన మద్దికేర, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, బిలేకల్ తదితర ప్రాంతాలలో అడపాదడపా వర్షాలు కురియడంతో ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టులో ఒక టీఎంసీ నీరు పైగా నే ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ వేసవికి ప్రాజెక్టు కింద ఉన్న తాగునీటి పథకాలకు నీటి ఇబ్బందిలేనట్లేనని తెలుస్తుంది.

## ఉప్పొంగిపొర్లుతున్న వేదావతి

**వర్షాల రాకతో రైతన్నలు ఆనందం**

**హొళగుంద మే 19, ప్రభాతవార్త:**



గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వేదవతి (హగారి ) లో ఉప్పొంగి పొర్లింది గత రెండు మూడు నెలలుగా ఎండాకాలంలో ఎండ తీవ్రతను భరిస్తున్న మూగజీవులకి ప్రజలకు ఉపశమనం కలిగింది వర్షాలు రెండు మూడు రోజులుగా సమృద్ధిగా కొనసాడంతో రైతన్నలు తమ తమ పొలాల్లో బిజీ అయిపోయారు వర్షాలు బాగా కురవడంతో వాగులు వంకలు పొలాల్లో నీరు చేరి రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు హాలో తట్టు ప్రాంతాల్లో ఇళ్లలో నీళ్లు చేరి తినే గింజలు తోపాటు తదితర సామాన్లు నీరు చేయడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు

## సమస్యల పరిష్కారానికి అధికారుల పర్యవేక్షన అవసరం

**– నగర పాలక కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబు**

**కర్నూలు మున్సిపల్, మే 19, ప్రభాతవార్త:**



ప్రజా ఫిర్యాదులు పరిష్కారం అయ్యేంతవరకు సంబంధిత అధి కారుల పర్యవేక్షణ అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల సమస్యలకు సంబంధించి 26 అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చిన అర్జీల్లో కొన్ని 29వ వార్డు ఉద్యోగ నగర్ నందు డ్రైనేజీ కాల్వలను నిరి ్మంచాలని స్థానికులు ఉమేష్, అన్సర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కోరారు. బండిమెట్ట నందు మురుగు కాల్వలు నిర్మించాలని స్థానికులు సాధిక్, అమీర్, బషీర్, ఇబ్రహిం తదితరులు కోరారు. టీడ్కో నందు గృహం కొరకు తాము చెల్ల్లించిన డిడి నగదును తిరిగి వెనక్కు ఇవ్వాలని ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన షంషాద్ బేగం విన్నవించారు.